రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

- గత ఏడాది కోతకు గురైన రోడ్డు
- మరమ్మతులు లేక రైతులు, ప్రయాణికుల అవస్థలు

కురవి: మండలంలోని సూదనపల్లి–జయ్యారం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. కోతకు గురైన రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనచోదకులు, ప్రయాణికులు, చేను, చెలకలకు వెళ్లే రైతులు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్ నుంచి కందికొండ, సూదనపల్లి, జయ్యారం మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసు నడుస్తుంది. దీనికి తోటు ప్రయాణికులను చేరవేసేందుకు ఆటోలు నడుస్తున్నాయి. అవే కాకుండా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు నిత్యం వస్తూ పోతుంటాయి. రోడ్డు ఇలా ఉంటే ప్రయాణించడం ఎలా? అని ప్రయాణికులు, రైతులు ప్రశ్నిస్తున్నారు. పొలాలు దున్నేందుకు ట్రాక్టర్లు వెళ్లేందుకు అవస్థలు పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించి రోడ్డుకు మరమ్మతు చేయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


కోతకు గురైన రోడ్డును చూపిస్తున్న రైతులు


కోతకు గురైన రోడ్డు పక్కన కర్రలు పెట్టిన వాహన చోదకులు

ట్రాక్టర్లు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది

ట్రాక్టర్లతో పొలాలు దున్నేందుకు ఈ రోడ్డు మార్గంలో వెళ్లాల్సి ఉంది. కోతకు గురైన రోడ్డు పక్క నుంచి వెళ్లడం ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి. రైతులు పొలాల వద్దకు వెళ్లడానికి వీలు కల్పించాలి.


– కందయ్య, రైతు, సూదనపల్లి

కాంగ్రెస్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

కురవి: ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో సీరోలు, కురవి మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు చేయడంలేదని ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం అమలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కార్యకర్తలు కలసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. ఎంపీ ఎక్కడున్నడో తెలియదని, ఆయనకు పదవుల మీద ఉన్న ద్యాస ప్రజలపై లేదన్నారు. గత ఎన్నికల్లో తాను ఓడిపోలేదని, ఓడించబడ్డానన్నారు. తాను మంత్రి అవుతానని బావించిన ఒక వర్గం వాళ్లు తనకు ఓటు వేయలేదన్నారు. ఇప్పుడు అలా చేయకుండా గ్రామాల్లో మంచి అభ్యర్థిని పెట్టి గెలిపించుకోవాలని సూచించారు. కేసులు పెడితే రెడ్యానాయక్ భయపడిపోడన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, గుగులోత్ రవినాయక్, ఉమా పిచ్చిరెడ్డి, కొండపల్లి శ్రీదేవి, నామా సైదులు, నూతక్కి నర్సింహారావు, కత్తెరశాల విద్యాసాగర్, రాయల వెంకటేశ్వర్లు, పెద్ది వెంకన్న, బిక్షంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: కాజీపేట మండలంలో సోమిడిలో ఉన్న మహబూబాబాద్ జిల్లాకు చెందిన బీసీ మహాత్మ జ్యోతిబాపూలే మహిళ డిగ్రీ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో స్పాట్ కౌన్సెలింగ్ ఈనెల 24న నిర్వహిస్తున్నమని అర్హులైన ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల సీహెచ్.సునీత ఆదివారం తెలిపారు. కళాశాలలో ఎంపీసీఎస్, ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంఎస్‌డీఎస్, బీజెడ్‌సీ, బీకాం, కంప్యూటర్ అప్లికేషన్స్, బీఏ గ్రూపుల్లో ఖాళీలు ఉన్నాయని, అర్హులైన విద్యార్థినీలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని, పూర్తి వివరాలకు 9491685294, 9676817038, 9505806053 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

ఎంపీని కలిసిన హౌసింగ్ బోర్డు కాలనీవాసులు


ఎంపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న కాలనీ కమిటీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్: ఎంపీ పోరిక బలరాంనాయక్ను హౌసింగ్ బోర్డు కాలనీ కమిటీ సభ్యులు ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హౌసింగ్ బోర్డు కాలనీకి సంబంధించిన విషయాలను కమిటీ అధ్యక్షుడు కట్ల వెంకన్న వివరించాడు. వారం రోజుల్లో కాలనీలో పర్యటిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, బాబు, కాశీం, బాలునాయక్, మల్లారెడ్డి నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న దాతలు

చిన్నగూడూరు: మండల కేంద్రం శివారు ఆకేరువాగు సమీపాన నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి ఆలయం కోసం మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాతల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. విరాళాల సేకరణలో భాగంగా మండల కేంద్రానికి చెందిన నట్టి వెంకటయ్య–శంకరమ్మ జ్ఞాపకార్థంగా వారి కూతురు–అల్లుడు బత్తిని రాధమ్మ లక్ష్మయ్య రూ.40,116లు విరాళంగా యాదవ సంఘం కమిటీ నిర్వాహకులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు చిత్తారి వెంకన్న, చిత్తారి వీరన్న, కొమ్ము మల్లయ్య, మురారి రమేష్, కొమ్ము ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



గార్ల: మండలంలోని గంగారంతండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆదివారం పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు లింగాల నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వర్లు, గోపి, సంధ్య, నరేష్ పాల్గొన్నారు. మండలంలోని చిన్నబంజర పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మోతీలాల్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశాడు.

బాధిత కుటుంబానికి చేయూత



మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఉల్లెపల్లి గ్రామస్తులు దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల అదే గ్రామానికి చెందిన చిదుముల వీరన్న అనారోగ్యంతో మృతి చెందాడు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం కావడంతో వారి కుటుంబ దీనస్థితిని చూసి గ్రామస్తులు చలించిపోయారు. కాంగ్రెస్ నాయకుడు బొడ్డు వెంకన్న ఆధ్వర్యంలో ముందుగా బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. గ్రామస్తుల సహకారంతో రూ.4వేలు నగదు, 50కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో బొడ్డు పెద్ద వెంకన్న, మహేష్‌రెడ్డి, ధనమ్మ, సావిత్ర, నర్సయ్య, జానయ్య, శ్రీను వీరభద్రం, వీరన్న, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి


మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నెహ్రూసెంటర్: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోల లక్ష్మీనారాయణ విమర్శించాడు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి కల్పిస్తామని చెప్పినప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తలను ఎంపిక చేసి నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీజనల్ వ్యాధులు ప్రారంభమైనందున పేదలు విషజ్వరాల బారిన పడకుండా వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలు, తండాలు, పల్లెల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని, రోగులకు అందుబాటులో మందులు, వైద్యులు ఉండేలా చూడాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీపై చర్య తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్, తుడుం వీరభద్రం, దారవత్ రవికుమార్, బేజాడి కుమార్, పరిషిక రవి, సిద్దేశ్వర్, సిద్దులు పాల్గొన్నారు.

గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలి



మాట్లాడుతున్న రవీందర్

నెహ్రూసెంటర్: గొర్రెలకు బదులుగా రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామన్న కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గొర్రెలమేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్, ప్రొఫెసర్ గడ్డం కృష్ణ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా 3వ మహాసభ ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కొంతమందికే గొర్లను పంపిణీ చేసి చేతులు దులుపుకుందని, గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్ల కాపర్లు తమ హక్కుల సాధన కోసం ఐక్యమత్యంగా ఉంటూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో కాడబోయిన లింగయ్య, ఆలేటి యాదగిరి, జంగా వసుమతి, బొల్లం అశోక్, కేశబోయిన మల్లయ్య, చిన్నాల కట్టమల్లు, నూకల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలి


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యమకారులు

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎస్.వీరస్వామి డిమాండ్ చేశాడు. స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఫోరం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, రూ.25వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో నారాయణ సింగ్, ఎండీ నాసర్, వాహెద్, హన్మంత్, ఖయ్యుం, ఖాజా పాషా, బాలరాజు, వెంకన్న, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కంకర పోశారు.. తారు మరిచారు

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

గార్ల: గార్ల నుంచి చిన్నబంజర గ్రామానికి ఆర్అండ్‌బీ నిధులు రూ.10కోట్ల వ్యయంతో చేపట్టిన బీటీ డబుల్ రోడ్డు నిర్మాణం నత్తనడకన కొనసాగుతుంది. బీటీ రోడ్డు నిర్మాణానికి రహదారిపై కంకర పోసి 8నెలలు దాటినా, రోడ్డుపై తారు పోయకపోవడంతో ఈ రహదారి ద్వారా వెళ్లే ద్విచక్రవాహనదారులు, ఆటోల్లో వెళ్తున్న ప్రజలు రోడ్డుపై కంకర తేలడంతో దుమ్ము దూళి లేస్తుండటంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. చిన్నబంజర, వేదనాయకపురం, గోపాలపురం, డాక్యాతండా, ప్రజలు నిత్యావసరాలు తీర్చుకునేందుకు మండల కేంద్రమైన గార్లకు ఆటోలు, ద్విచక్రవాహనాల ద్వారా వస్తూ రోడ్డుపై కంకర తేలడంతో ఈ రహదారి గుండా ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రహదారిపై తారు పోసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేశారు.


కంకరతో ఉన్న రహదారి

కంకర రోడ్డుపై వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది

బీటీ డబుల్ రహదారి నిర్మిస్తామని రహదారిపై కంకర పోసి 8 నెలలు గడిచినా రహదారిపై తారు పోయక పోవడంతో, రహదారి గుండా వెళ్లాలంటే లేవడంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి కంకర రహదారిపై తారు పోసి ప్రజల ఇబ్బందులను తొలగించాలి.


– ఇమ్మడి గోవింద్, గోపాలపురం

ఆశ కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి


మాట్లాడుతున్న మాధవి

నెహ్రూసెంటర్: ఆశ కార్యకర్తలకు రూ. 26వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి డిమాండ్ చేశారు. సంఘ కార్యాలంయలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న ఆశ కార్యకర్తలను గుర్తించి వేతనాలు పెంచి ఇవ్వాలన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని, జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, హసీనాచ స్వరూప, రేణుక, కరుణ, చంద్రకళ, నిర్మల, రాధా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించాలి

తొర్రూరు రూరల్: ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేసి, మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ సారథి డిమాండ్ చేశాడు. ఆదివారం మండలంలోని వెలికట్ట గ్రామంలో సీపీఐ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ సారథి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వామపక్షాల భావజాలాన్ని లేకుండా చేసేందుకు ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు తమ్మెర విశేశ్వర్‌రావు, భిక్షపతి, బందు మహేందర్, కిరణ్, యాకమ్మ పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుపై ఉద్రిక్తత

బయ్యారం: మండలంలోని సింగారం(కొత్తపేట)లో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఆదివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో అధికార పార్టీకి చెందిన వారు ఒకచోట విగ్రహం ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు మరోచోట మరో విగ్రహం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన విగ్రహంను గద్దెపై ప్రతిష్ఠించడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గ్రామానికి చేరుకున్న ఎస్సై తిరుపతి బీఆర్ఎస్‌కు చెందిన వారు ప్రతిష్ఠించిన విగ్రహంను కిందకు తీయాలని కోరడంతో ఉద్రిక్తతకు దారితీసింది. ఈక్రమంలో పోలీసులతో కొందరు వాగ్వాదానికి దిగడంతో విగ్రహంను గద్దెపైనే ఉంచి పోలీసులు వెనుదిరగడంతో పరిస్థితి సద్దుమణిగింది.

ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

కురవి: సీరోలు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సీరోలు గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోల శివ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. సీరోలు టౌన్ అధ్యక్షుడిగా తగరం సంపత్, ఉపాధ్యక్షుడిగా తగరం లక్ష్మణ్, కార్యదర్శిగా కొర్ని గణేష్‌లను ఎన్నుకున్నారు.

భగవద్గీతపై ప్రచారం

కేసముద్రం: గురుపౌర్ణమి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక మహబూబాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని పెనుగొండ గ్రామంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, రజిత, సంతోష, సాయి పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు


కేసముద్రం: ఉప్పరపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గార్ల: దేశ్యాతండాలో పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు


మహబూబాబాద్ రూరల్: గుండ్లబోడు తండాలో గిరిజనుల పూజలు..

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం పంచాయతీ దేశ్యాతండాలో ఆదివారం గిరిజనులు వర్షాలు కురువాలని కోరుతూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహబూబాబాద్ రూరల్: వరుణుడు కరుణించి.. వర్షాలు కురిపించాలని వేడుకుంటూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామ శివారు గుండ్లబోడు తండలో స్థానిక గిరిజనులు ఆదివారం పూజలు నిర్వహించారు.

కేసముద్రం: వరుణదేవా కరుణించవా అంటూ మహిళలంతా కలిసి ఉయ్యాల పాటలతో అలరించిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వర్షాలు పడుతాయనే ఆశతో పలుచోట్ల రైతులు ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేశారు. కానీ వర్షాల జాడలేక పోవడంతో, వర్షాలు కురవాలని గ్రామం నడిబోడ్డున మహిళలు ఉయ్యాల పాటలు పాడుతూ.. సందడి చేశారు.

లయన్స్‌క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

తొర్రూరు: లయన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో చేపట్టారు. అధ్యక్షురాలిగా తుమ్మూరి శ్రీదేవి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కూన పద్మవతి, కోశాధికారిగా వేముల మంజులతోపాటు కార్యవర్గ ప్రతినిధులచే ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షురాలు మాదవపెద్ది వాణి, సుధాకర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీనర్సింహరావు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కార్యవర్గం సభ్యులు

ఎమ్మెల్సీ పరామర్శ

నెల్లికుదురు: మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో పానుగోటి రామచందర్‌రావు వృద్ధాప్యంతో ఆదివారం మృతిచెందాడు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు తన బంధువైన మృతుడు రామచందర్‌రావు కుటుంబాన్ని నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతోపాటు దేవేందర్‌రావు, రమేష్, యశోదభాస్కర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థినులకు పరామర్శ

నెహ్రూసెంటర్: అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హార్టికల్చర్ కళాశాల విద్యార్థినులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బానోత్ రవికుమార్ ఆదివారం పరామర్శించారు.

ఆర్థికసాయం



గంగారం: గంగారం మండలంలోని కాటినాగారం గ్రామానికి చెందిన చిన్నా మూతి శ్రావణి ఇటీవల బావిలో పడి మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కోదండారామ సేవా కమిటీ నాయకులు పరామర్శించి, రూ.13,500ల ఆర్థిక సాయం అందించారు.

సంతాప సభ

బయ్యారం: ప్రతిఘటనా పోరాటాల బాటలో అమరత్వం సాధించిన కేదాస్ భాస్కర్ ఆశయాలను విప్లవ శ్రేణులుగా ముందుకు తీసుకెళ్దామని న్యూడెమోక్రసీ రాష్ట నాయకుడు ఆరెళ్లి కృష్ణ అన్నారు. మండలంలోని కొత్తగూడెంలో కోటమ్మ అధ్యతన ఆదివారం నిర్వహించిన భాస్కర్ సంతాప సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సభలో నాయకులు పొమ్మయ్య, ఊక్లా, వసంత రావు, అర్జున్‌రావు, మదార్, రాంసింగ్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

నమోదు చేసుకోవాలి

పెద్దవంగర: ప్రధాన మంత్రి ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల క్లస్టర్ ఏఈఓ రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని బొమ్మకల్లు గ్రామంలో నేడు కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతు కార్యక్రమంలో పాల్గొన్నాలని సూచించారు.

ట్రాక్టరు తగిలి వ్యక్తికి గాయాలు

దంతాలపల్లి: ట్రాక్టరు ట్రాలీ తగిలి ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం.. మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన తెప్ప ఉప్పలయ్య సొంత పనిపై మండలకేంద్రానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈక్రమంలోనే అదే రాహదారిపై వెళ్తున్న ఇటుక ట్రాక్టర్ గోపా తండా వద్ద ద్విచక్రవాహనాన్ని తాకడంతో ఉప్పలయ్యకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినట్లు ఆదివారం తెలిపారు.

నిధులు లేక.. లీకేజీ అరికట్టలేక


లీకవుతున్న నీరు

బయ్యారం: చిత్రంలో కనపడుతున్న నీరు మండలంలోని జగ్గుతండా పంచాయతీలోని మంచినీటి పైపు నుంచి లీకేజీ ద్వారా బయటకు వచ్చిన నీరు. ఈ లీకేజీ నీటిని అరికట్టాలంటే పైపులైన్‌ను తవ్వి బయటకు తీయాలి. ఇందుకు ఆర్థికంగా నిధులు అవసరం ఉండడంతో పంచాయతీలో నిధులు లేవని లీకేజీ నీటిని అరికట్టలేకపోతున్నారు. లీకేజీ ద్వారా బయటకు వెళ్తున్న నీటిని అరికట్టాల్సిన అవసరం సంబంధిత అధికారులపై ఉంది.

అనారోగ్యంతో పురోహితుడి మృతి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన పురోహితుడు లింగోజు కృష్ణమూర్తి (90) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు.

సదస్సును జయప్రదం చేయండి

దంతాలపల్లి: ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఈనెల 25న వరంగల్ పట్టణంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో సదస్సు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరిట జరుగుతున్న హత్యాకాండను ఆపి మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఊడుగుల పెద్ద లింగన్న, ఊడుగుల అనిల్, సాహజాన్ పాషా, మల్లయ్య, కొండ సోమయ్య, సర్వం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు